

# స్వీట్ సిక్స్టీన్

పదహారేళ్ళ ప్రాయం చేసే చిలిపి తనానికి కోటి దండాలన్న కవికి కోటి దండాలు—అంత తియ్యగా చెప్పినందుకు.

నా పదహారో యేట – తల్చుకుంటే నవ్వొస్తుంది. నిజంగా నేనేనా అలా చేసిన దని! మా తాతగారింట్లో ఉండి చదువు కున్నాను నేను.

ఆ రోజుల్లో తాతగారింట్లో కొత్తగా మేడ మీద అద్దెకు దిగేరు ఓ డాక్టరు గారు. మరో ఊరినుండి మా ఊరు ట్రాన్స్‌ఫర్ అయిందాయనకి. ఇద్దరు కొడుకులు, ఓ కూతురు. పెద్దబ్బాయి రమేష్ ఇంటర్లో చేరాడట ఆ సంవత్సరమే. చిన్నబ్బాయి శంకర్ నాక్లాసే. మా ఊరొచ్చే ముందరే ఏదో జబ్బుచేసి ఆ డాక్టరు భార్య హఠాత్తు చనిపోయిందట. వాళ్ళు బాగా కలవాళ్ళు-సంస్కారులు.

మా తాతగారూ డాక్టరుగా నే రిటైరయి ప్రైవేటు ప్రాక్టీసు చేస్తూండే వారు. మా తాతగారికీ, ఆ డాక్టరు గారికీ వయస్సులో ఎంతో తేడా ఉన్నా చాలా స్నేహంగా కలిసి పోయారు. ఆయన ఎన్నో సార్లు కంట తడిపెట్టుకుంటూ ఆయన భార్య రూప లావణ్యాలు, గుణగణాలు—తెలివి తేటలు ఏకరువు పెడుతుంటే వాళ్ళ పాపతో ఆడుకుంటూ నేను వింటూండే దాన్ని. చాలా బాధనిపించేది. వాళ్ళ కుటుంబం చాలా పెద్ద కష్టానికి గురైంది. ఏంచేసి వాళ్ళని సంతోష పెట్టగలం నని పించేది.

రమేష్ చాలా గంభీరంగా ఉండేవాడు, నాతో చదివే శంకర్ బొత్తిగా ఆడపిల్లలా సిగ్గుపడుతుండేవాడు. ఎక్కువ మాట్లాడక పోయినా ఎందుకో రమేష్ నెక్కువ అభి మానించేదాన్ని నేను.

ఆ రోజు దీపావళి. ఇంట్లో చేసుకున్న పిండి వంటలు డాక్టరు గారింట్లో ఇచ్చి రమ్మని పంపింది అమ్మమ్మ నన్ను. నేను వెళ్ళే సరికి డాక్టరు గారు లేరు. రమేష్ కళ్ళు తుడిచేసుకొని లోపలికి వెళ్ళిపోయేడు. శంకర్ దిగులుగా కూచున్నాడు. పిండి వంటలు టేబిల్ మీద పెట్టి, దగ్గరగా వచ్చి ఏం అలా ఉన్నావని అడిగేను. వాళ్ళమ్మ గుర్తు వచ్చిందని చెప్పి ఏడ్చేసాడు. నా కెందుకో అప్పుడూ, ఇప్పుడు కూడా ఏడ్చే వాళ్ళు చాలా నా కంటే ఎంతో చిన్న వాళ్ళుగా కనిపిస్తారు.

ఆ రోజేమిటో నాలో చిత్రమైన




కమలా శాస్త్రి

## "జ్ఞాపకం"

హృదయ తిమిర గర్భంలో
అశ్రుధూమాన్ని వదులుతూ
అనాది నుండి కాలే అగరవత్తి....
జ్ఞాపకం—

కాల వల్మీకంలోకి
కదలిపోతూ ... అనుభవ సర్పం
వదలి వెళ్ళిన కుబుసం జ్ఞాపకం—
ప్రణయ చరిత్ర పేజీల నుండి
రక్తం కక్కుకొంటూ
రాలిపోయిన అక్షరం .. జ్ఞాపకం—
ఆనందమయ జీవన గృహంలోకి
అప్పుడప్పుడు అంధకారాన్ని
ప్రసరింపచేసే గవాక్షం
జ్ఞాపకం—

హృదయ భూగర్భంలో
పాతిన అనుభవాల శవాలపై
అందంగా కట్టబడిన సమాధి....
జ్ఞాపకం —

వీరపల్లె వీణావాణి

ఆవేశం చెలరేగింది. వెంటనే డాక్టరుగారి పేరున ఓ ఉత్తరం రాసి పోస్ట్ చేసాను- చాలా ముసలి భాషతో; మొత్తాని కా ఉత్తరం సారాంశ మేమిటంటే - ఆయన పిల్లలను నేను తల్లిలా చూస్తానని, నన్ను పెళ్ళి చేసుకోమనీ, నేనిలా రాసినట్టు ఎవ్వరికి చెప్పవద్దని కూడా రాసేను.

ఆయన జవాబివ్వలేదు. ఆ విషయం గురించి నాతో ఎప్పుడూ మాట్లాడనూ లేదు. నా ఉత్తరం అందలేదన్న మాట. పోన్లే, ఇంతతో వదిలింది. తాత గారికి తెలిస్తే ఎంత గొడవ జరిగేదో! అని సంతృప్తి పడ్డాను.

తర్వాత నేను బి. యస్సి, ఎమ్మెస్సీ కూడా చేసాను. అప్పుడప్పుడు నే చేసిన తెలివితక్కువ పని గుర్తొచ్చి అదోలా భయం వేసేది ముందులో, తర్వాత నవ్వు వచ్చేది. నా ఇరవై ఆరోయేట పెళ్ళయింది.

ఒక సారి రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణంచేస్తున్నాం, మావారూ, నేనూ, మా మూడేళ్ళ పాప. మా ఎదురు బెర్త్‌లో మనిషి—ఎవరో కాదు - ఆనాటి డాక్టరు గారు! ఎంతో ముసలిగా అయి పోయారు. మా వారిని పరిచయం చేసాక బోలెడు కబుర్లు చెప్పుకున్నాం.

మా పాప ఒకటే అల్లరి చేస్తోంది. "వాళ్ళమ్మలాగే గొప్ప దూకుడు! అన్నారు" మా శాంతమూర్తి నవ్వుతూ.

"ఇంత దూకుడు పిల్లల్ని చాలా జాగ్రత్తగా పెంచాలి సుమండీ! లేక పోతే, చాలా కష్టం — పదహారేళ్ళ వయసులో ఏభై ఏళ్ళ వాడిని పెళ్ళాడతాననే దూకుడు పిల్లల్ని కూడా నాకు తెలుసు" అంటూ గమ్మత్తుగా నవ్వేరాయన. నేనొక్క సారి అదోలా అయిపోయాను.

బండి ఆగిందో స్టేషన్లో. "ఏం దూకుడు పాపాయ్! వెళ్ళనా ఇక. బెస్ట్ ఆఫ్ లక్!" రహస్యంగా అంటూ గమ్మత్తుగా నవ్వుతూ దిగేరాయన. నేనూ నవ్వేసాను హాయిగా.

నేనా నాడు చేసిన పని మా వారికి చెప్పకుండా ఉండలేకపోయాను - ఆయన పెద్దగా నవ్వేసి, "ఏదో మంచివాడు కనుక ఆ డాక్టరు ధర్మమానని నువ్వు నాకు దక్కేవు కానీ అందరూ అంత మంచి వాళ్ళుండరు. ఎందుకేనా మంచిది మన పాపని టీనేజ్‌లో కాస్త జాగ్రత్తగా చూసుకో—అనుభవశాలివి కదా!" అన్నారు కొంటెగా. ■




... ఆప్కో చేనేత వస్త్రాలు

మృదువుగా, మనోహరంగా ఉండే ఈ వస్త్రాలు ఉల్లాసాన్ని కల్గిస్తాయి. సిసలైన పట్టు, అద్భుతమైన కాటన్, పోలియస్టర్, జనత చీరలు, ధోవతలు అవే ఆప్కో వస్త్రాలు ... మీకు అందుబాటులో వున్న విభిన్న శ్రేణులు. మీరు చవిచూడదగిన చక్కటి అనుభూతి అదే మధురానుభూతి.

APSHWCSL

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్లూం వీవర్సు కోపరేటీవ్ సొసైటి లిమిటెడ్.
నారాయణగూడ, హైదరాబాద్.

KIRON/APCO